**సైబర్ నేరాల దర్యాప్తు MoU పై భారతదేశం మరియు US సంతకం చేసాయి**

జనవరి 18, 2025

17 జనవరి 2025 నాడు వాషింగ్టన్ DC లో సైబర్ నేరాల దర్యాప్తులో సహకారాన్ని పెంపొందించడానికి భారతదేశం మరియు US ఒక MoU పై సంతకం చేశాయి.

2. ఈ MoU పై యునైటెడ్ స్టేట్స్ లోని భారత రాయబారి, శ్రీ వినయ్ క్వాత్రా మరియు యునైటెడ్ స్టేట్స్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (DHS) యాక్టింగ్ డిప్యూటీ సెక్రటరీ అయిన మిస్ క్రిస్టీ కెనెగల్లో సంతకాలు చేసారు.

3. భారతదేశం తరపున MoU ను అమలు చేయడానికి భారతీయ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C), హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MHA) బాధ్యత వహిస్తాయి. US తరపున, హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం (DHS), మరియు దాని సంస్థాగత ఏజెన్సీలు U.S. ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్‌మెంట్ (ICE), మరియు హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ సైబర్ క్రైమ్స్ సెంటర్ (C3) బాధ్యత వహిస్తాయి.

4. ఈ MoU ఇరు దేశాల సంబంధిత ఏజెన్సీలకు క్రిమినల్ దర్యాప్తులలో సైబర్ ముప్పు ఇంటెలిజెన్స్ మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ ఉపయోగానికి సంబంధించి పరస్పర సహకారం మరియు శిక్షణ స్థాయిని పెంపొందించడానికి అనుమతిస్తుంది.

5. భారతదేశం మరియు US ఎదుర్కొంటున్న ఉగ్రవాదం మరియు హింసాత్మక తీవ్రవాదం, ఉగ్రవాదం కోసం నిధులు సమకూర్చడం, డ్రగ్ రవాణా, వ్యవస్థీకృత నేరం, మానవ అక్రమ రవాణా, చట్టవిరుద్ధమైన వలసలు, మనీ లాండరింగ్ మరియు రవాణా భద్రత వంటి సాధారణ భద్రతా సవాళ్లతో సైబర్‌క్రైమ్ గూఢమైన సంబంధాలను కలిగి ఉంది. సమగ్ర మరియు ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా భారతదేశం-US భద్రతా సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి సైబర్ క్రైమ్ దర్యాప్తుల పై ఏర్పాటు చేసిన ఈ MoU వీలు కల్పిస్తుంది

న్యూ ఢిల్లీ

జనవరి 18, 2025